

వివరాలు మెయిన్‌లో

**నల్లగొండకు రూ.383 కోట్లతో తాగునీటి ప్రాజెక్టులు**


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 03 ఆగస్టు , 2026 | పేజీలు :5


# రూ. లక్షలు ఖర్చు.. ఫలితం శూన్యం

## మట్టి దిబ్బగా మారిన పల్లె ప్రకృతి వనం

**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలోని ఎస్‌డబ్ల్యూ లింగోటం గ్రామంలో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం, స్వచ్ఛమైన గాలిని అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపంతో ఉనికిని కోల్పోతోంది. లక్షల రూపాయల ప్రజాధనంతో అభివృద్ధి చేసిన ఈ వనం ప్రస్తుతం మొక్కలు లేక, నిర్వహణ లేక కేవలం మట్టి దిబ్బగా మారి దర్శనమిస్తోంది.గ్రామస్తుల కథనం ప్రకారం.. ఆరు నెలల క్రితం వరకు నాటిన మొక్కలకు నీరు పోసినా, అనంతరం నిర్వహణ పూర్తిగా నిలిచిపోయింది. సరైన సంరక్షణ, ఫన్సింగ్ లేకపోవడంతో మొక్కలు ఒక్కొక్కటిగా ఎండిపోయాయి. ప్రస్తుతం అక్కడ విలువైన మొక్కల స్థానంలో పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు మాత్రమే కనిపిస్తున్నాయి. రక్షణ గోడలు, గేటు లేకపోవడంతో పశువులు స్వేచ్ఛగా లోపలికి ప్రవేశించి మిగిలి ఉన్న కొద్దిపాటి మొక్కలను కూడా మేస్తున్నాయి. వాకింగ్ ట్రాక్‌లు, సందర్శకుల కోసం ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచీలు మట్టిలో కూరుకుపోయి శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో ప్రజలు విహారానికి ఉపయోగపడాల్సిన ప్రకృతి వనం పూర్తిగా నిరుపయోగంగా మారింది.గ్రామంలో అందమైన పార్కు ఏర్పడుతుందని ఎంతో సంతోషించాం. కానీ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో లక్షల రూపాయల ప్రజాధనం వృథా అయింది'' అని స్థానిక గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ నిధులతో నిర్మించిన అభివృద్ధి పనులను నిర్వహణ లేకుండా గాలికొదిలేయడం బాధాకరమని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ, మండల స్థాయి అధికారులు వెంటనే స్పందించి పల్లె ప్రకృతి వనాన్ని పునరుద్ధరించాలని, కొత్తగా మొక్కలు నాటి తగిన రక్షణ చర్యలు చేపట్టి పూర్వ వైభవం తీసుకురావాలని వారు డిమాండ్ చేస్తున్నారు.







# పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్‌లో నిరుద్యోగ యువతకు అన్యాయం : ఎఐవైఎఫ్

**ప్రజాపక్షం/వలిగొండ :** అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) వలిగొండ మండల సమితి సమావేశం మేడి దేవేందర్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఏల్లంకి మహేష్ మాట్లాడుతూ జూలై 29న రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి పోలీసు రిక్రూట్మెంట్ నోటిఫికేషన్‌లో కోడ్ నెంబర్ 21 సివిల్ కానిస్టేబుల్ , కోడ్ నెంబర్ 22 ఏఆర్ కానిస్టేబుల్ జాబితాలో యాదాద్రి భువనగిరి జిల్లా (ఖాళీలు)లేకపోవడం వల్ల జిల్లాకు సంబంధించిన నిరుద్యోగుల్లో ఆందోళన మొదలైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2021 డిసెంబర్ 317 జీవో ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా, రాచకొండ పరిధిలో ఉండేది నల్గొండ, సూర్యాపేట ఇతర జిల్లాలకు చెందిన పలువురు కానిస్టేబుళ్లు యాదాద్రి జిల్లాలో విధులకు కేటాయించబడ్డారు ఈ కేటాయింపు పారదర్శకంగా జరగలేదన్నారు. అనంతరం ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించి యాదాద్రి భువనగిరి జిల్లాను రాచకొండ కమిషనరేట్ పరిధి నుండి వేరు చేసి 6నెలలు గడుస్తున్నప్పటికీ ఇతర జిల్లాలకు చెందిన కానిస్టేబుల్‌లను వారు సంబంధిత స్థానిక కేడర్లకు బదిలీ చేయకపోవడం వల్ల నల్లగొండ సూర్యపేట జిల్లాలో గణనీయమైన ఖాళీలు ఏర్పడ్డాయి కానీ యాదాద్రి భువనగిరి జిల్లాలో ఖాళీలు లేకుండా పోయింది. జిల్లాకు చెందిన నిరుద్యోగులకు అన్యాయం జరిగిందన్నారు. వెంటనే ఇతర జిల్లాల నుంచి వచ్చిన కానిస్టేబుళ్లను సంబంధిత స్థానిక కేడర్లకు బదిలీ చేసి వాస్తవిక ఖాళీలను గుర్తించి నోటిఫికేషన్ వెయ్యాలని ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎండి నయీమ్, వలిగొండ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, మండల సహాయ కార్యదర్శి గుండె గాని నాగరాజు, మండల ఉపాధ్యక్షులు కనక బోయిన నందు, కార్యవర్గ సభ్యులు సంఘీ కృష్ణ, కన్నెబోయిన శివ సాయి, ఫణి ధర్, తదితరులు పాల్గొన్నారు





# గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

## గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు పబ్బు వీరస్వామి

**ప్రజాపక్షం/మర్రిగూడ :** గీత వృత్తిని పరిశ్రమగా గుర్తించడంతో పాటు గీత కార్మికుల సంక్షేమం కోసం రూ.1,000 కోట్ల ప్రత్యేక నిధిని కేటాయించాలని గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు పబ్బు వీరస్వామి డిమాండ్ చేశారు. మండలంలోని సిపిఐ కార్యాలయంలో ఆదివారం మండల గీత పనివారల సంఘం నాలుగో మహాసభ ఎరుకలి నిరంజన్ అధ్యక్షతన నిర్వహించారు.ఈమహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన వీరస్వామి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గీత కార్మికుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు.ఎన్నికల సమయంలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలన్నింటినీ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి నియోజకవర్గంలో నీరా ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని, విధి నిర్వహణలో మరణించిన గీత కార్మికుల కుటుంబాలకు తక్షణమే భార్యకు పింఛన్ మంజూరు చేయాలని, చెట్లు ఎక్కే కార్మికులకు టీవీఎస్ మోపెడ్‌లు అందించాలని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అనంతరం 15 మంది సభ్యులతో నూతన మండల కౌన్సిల్‌ను ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా అయితగోని వెంకటయ్య, కార్యదర్శిగా ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులుగా బోడ అంజయ్య, కొత్త శేఖర్,సహాయ కార్యదర్శిగా కర్నాటి శేఖర్, కోశాధికారిగా అయితగోని యాదయ్యలను ఎన్నుకోగా,మరో ఐదుగురిని కార్యవర్గ సభ్యులుగా నియమించారు. సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఈదుల బిక్షం రెడ్డి, మండల కన్వీనర్ బుర్ర శేఖర్, సత్యంతో పాటు పెద్ద సంఖ్యలో గీత కార్మికులు పాల్గొన్నారు.



## ఉపాధి సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం ఉపాధి హామీ పనులు ప్రారంభమైన నాటి నుండి ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న సిబ్బందిని ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుంటూ వారిని రెగ్యూలర్ చేయకుండా, పనికి తగ్గ వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయడం బాధాకరం అని సిపిఐ గుండాల మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య అన్నారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తోందని, ఉపాధి హామీ సిబ్బంది కష్టపడి విధులు నిర్వహిస్తూ ప్రభుత్వానికి గౌరవాన్ని తీసురావడంతో పాటు పేద ప్రజలకు పనికల్పిస్తున్న నేపథ్యంలో ఉపాధి హామీ సిబ్బందికి వేతనాలు పెంచకుండా వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన అన్నారు. తక్షణమే ఉపాధి హామీ సిబ్బందితో ప్రభుత్వం చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఘనంగా మహంకాళి బోనాలు



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండకొత్తపల్లి గ్రామంలో మహంకాళి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గత ఐదు రోజులుగా నిర్వీరామంగా నిర్వహిస్తూ వేద పండితుల ఆధ్వర్యంలో యజ్ఞ హోమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం మహంకాళి అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఎప్పటికప్పుడ చర్యలు తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని సర్పంచ్ గద్వాల ఉపేందర్, ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉపేందర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరేందర్‌గౌడ్‌కు సన్మానం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కాంగ్రెస్ పార్టీ మిర్యాలగూడ మండల అధ్యక్షుడిగా నూతనంగా ఎంపికైన గుండు నరేందర్ గౌడ్‌ను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు అందించారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని గౌడ సంఘం భవనంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. నరేందర్ గౌడ్‌ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతలు స్వీకరించిన నాయకులు నిబద్ధతతో పనిచేస్తూ పార్టీ స్థానిక యంత్రాంగాన్ని మరింత ముందుకు నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గౌడ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలు అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలి



**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని నెమరుగొముల, జమ్మిలాపేట, రాయరావుపేట గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన పోచమ్మ బోనాల వేడుకల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, కార్మికులు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని గ్రామాలు అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని అమ్మవారిని కోరారు. అనంతరం బోనాల నిర్వాహకులు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని డప్పు వాయిద్యాలతో ఊరేగించి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఫోటోల శ్యామ్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్ పాల్గొన్నారు.

## మాలల మహాధర్నా విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** జాతీయ మాలమహానాడు ఆధ్వర్యములో ఈనెల 8న నల్లగొండలోని గడియారం సెంటర్ వద్ద చేపట్టే మహా ధర్నా కు మాలలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని చందనపల్లి గ్రామంలో మహాధర్నకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పుట్టిన నాటి నుంచి నేటి వరకు పార్టీకి వెన్ను దండుగా ఉంటూ కాంగ్రెస్ ను భుజాల మీద మోస్తూన్నా మాలలను రేవంత్ రెడ్డి మోసం చేశాడని ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్‌సి వర్గీకరణను ఆశాస్త్రీయంగా వర్గీకరించి మాలలకు తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ ప్రోగ్రాం ఇన్చార్జి కూన యాదయ్య,పట్టేటి రవి,గంగుల యాదయ్య,సంద నాగరాజు,నీరుడు నాగయ్య,వల్కి నితిన్, సంద సాయి,శివ,సామ ఇస్సాకు,తెలగమళ్ల గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అమరుడు వెంకయ్య సేవలు మరువలేనివి



**ప్రజాపక్షం/చండూరు:** భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు , రైతు సేవా సహకార సంఘం మాజీ డైరెక్టర్ కామ్రేడ్ బరిగల వెంకయ్య 3వ వర్ధంతిని చండూరు మండలం కొండాపురం గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామలింగయ్య పార్టీ నాయకులతో కలిసి బరిగెల వెంకయ్య స్మారక స్థూపం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రామలింగయ్య మాట్లాడుతూ బరిగెల వెంకయ్య కొండాపురం గ్రామంలో పేదలకు ఇండ్లు , రేషన్ కార్డులు ఇప్పించి పేద ప్రజల మన్ననలు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చండూరు మండల సహాయ కార్యదర్శి బొడ్డు వెంకటేశ్వర్లు , మండల కార్యవర్గ సభ్యులు బరిగెల వెంకటేశ్ , సిహెచ్ ఊషయ్య , ఇరిగి సంజీవ , గ్రామశాఖ కార్యదర్శి గడ్డం నవీన్ , ఉప సర్పంచ్ గడ్డం యాదయ్య , బోయపల్లి అంజయ్య , గోపయ్య ,లక్ష్మ య్య , ఇరిగి ప్రవీన్ , అమరుడు బరిగెల వెంకయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో 10న జైలు భరో



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** స్వాతంత్ర్యోద్యమ కాలంలో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర పాలకులు అవలంబిస్తున్న రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై ఈనెల 10వ తేదీన సేవ్ ఇండియా నినాదంతో నిర్వహించనున్న జైలు భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మండలంలోని తుంగపాడు గ్రామంలో నవంబర్‌లో జరిగే రైతు సంఘం జాతీయ మహాసభల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆ గ్రామంలో రైతులను కలిసి మాట్లాడారు. జాతీయ మహాసభలకు కావలసిన విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న దివాలాకోరు విధానాల వల్ల ప్రభుత్వ రంగ సంస్థలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డబ్బీకార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, రమేష్ పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని పూజలు



**ప్రజాపక్షం/అనంతగిరి:** వర్షాలు కురవాలని మండలంలోని వాయిలసింగారం గ్రామంలో బొడ్రాయి సీతలమాత ముత్యాలమ్మ, కోటమైసమ్మ, ఇంద్రవెల్లి ముత్యాలమ్మ, అంకమ్మ దేవతలకు ఎలినోవా ప్రభావం వల్ల వర్షాలు కురువడం లేదని ఆదివారం గ్రామస్తులు సమిష్టిగా వర్షాలు కురవాలని 101 జల బిందెలతో నీళ్లు, పసుపు, కుంకుమ కొబ్బరికాయలు కొట్టి గ్రామదేవతలకు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చుండూరు వెంకటేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, ముదిరాజ్ సంఘం నాయకులు గుండ్లపల్లి వెంకన్న, బిజేపి జిల్లా కార్యదర్శి పగిడి రామారావు, నాగరాజు, గద్దె శ్రీను, బుర్ర వెంకన్న, పగిడి మల్లయ్య, మురళి పాల్గొన్నారు.



## సాహిత్యంలో సహజమార్పు

**ప్రజాపక్షం/కోదాడ:** సాహిత్యంలో సమాజంలో మార్పు వస్తుందని విశ్రాంత తెలుగు అధ్యాపకులు శ్రీరామకవచం వెంకటేశ్వర్లు, మంత్రిప్రగడ భారతరావు లు పేర్కొన్నారు. ఆదివారం కోదాడ గుంటి రఘునాధ స్వామి ఆలయంలో స్థానిక కవులు రచించిన వేకువ కిరణాలు కవిత సంకలనాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమత ప్రాంత వర్గాలుగా విడివడిన మనందరిని సాహిత్య ఏకం చేస్తుందన్నారు. ఈ కవిత సంకలనాన్ని ఆలయ వంశపారపర్య ధర్మకర్తగా స్వర్గీయ గునుగుంట్ల రంగయ్య గారికి అంకితం ఇవ్వడం శుభపరిణామం అన్నారు. తాను ధర్మకర్తగా ప్రతి ఉగాదికి కవి సమ్మేళనం నిర్వహించి కవులను శాలువాతో సత్కరించేవారని కొనియాడారు. తొలి ప్రతిని ఆయన కుమారుడు భాస్కర్‌కు అందజేశారు. ఈ సమావేశంలో తేజ విద్యాలయ కరస్పాండెంట్ సోమిరెడ్డి, తుంగతుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ పోతుగంటి నాగేశ్వరరావు, బాలసాహిత్య కవి కృష్ణమూర్తి, షేకు శ్రీనివాసరావు, సాహిత్యప్రియులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాల ఏర్పాటు ప్రజలకు భద్రత

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** గ్రామాలు పట్టణాల్లో సీసీ కెమెరాలను విస్తృతంగా ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు భద్రతతో పాటు, దొంగతనాలు ఇతర నేరాలను సమర్థవంతంగా నియంత్రించవచ్చని ఎస్సై పాండు అన్నారు. సంస్థాన్ నారాయణపురం వర్తక సంఘం సభ్యులు ఏర్పాటుచేసిన సమావేశానికి ఎస్సై పాండు హాజరై మాట్లాడుతూ ప్రతి ప్రధాన కూడలి వ్యాపార సముదాయాలు కాలనీలు గ్రామ ప్రవేశ మార్గాలు దేవాలయాలు విద్యాసంస్థలు తదితర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. 25 మంది షాపు యజమానులకు సిసి కెమెరాలు అమర్చుకోవాలని నోటీసులు ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షుడు వంగరి రఘు, కోశాధికారి సురక్షితం, తెలంగాణ బిక్షం, ఉప్పల వెంకటేష్, చిలివేరు శంకర్, ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

## డాక్టర్ తిప్పర్తి యాదయ్యకు చండూరు సిపిఐ శ్రేణుల ఘన సన్మానం



**ప్రజాపక్షం/చండూరు:** మాల్కాజిగిరి మున్సిపల్ కార్పోరేషన్ జాయింట్ కమీషనర్‌గా జూలై 31న పదవి విరమణ పొందిన డాక్టర్ తిప్పర్తి యాదయ్యను శనివారం చండూరు సిపిఐ కార్యాలయంలో ఘనంగా ఘనంగా సన్మానించారు. డాక్టర్ తిప్పర్తి యాదయ్యను సన్మానించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామలింగయ్య , సిపిఐ చండూరు మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్, ప్రముఖ న్యాయవాది , మాజీ చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్రం వెంకట్‌రెడ్డి , ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు తిప్పర్తి మహేష్ , పల్లె వెంకన్న ,మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు చిత్రం సైదులు , బట్టపోతుల ప్రదీప్ , గుండ లింగారెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు బరిగెల వెంకటేష్ , దోటి వెంకన్న , సిహెచ్ ఊషయ్య , చండూరు ప్రజాపక్షం రిపోర్టర్ కర్నాటి వెంకటేశం , సిపిఐ పుల్లెంల శాఖ కార్యదర్శి శివర్ల లింగస్వామి , జోగిగూడెం సర్పంచ్ ఆలేటి యాదయ్య , నాయకులు ఒట్టి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండలంలోని కోతులాపురం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కురుమిద్ద వినోద ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పుట్టిన తొలి గంటలోనే శిశువుకు తల్లిపాలు పట్టించడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. పుట్టిన బిడ్డకు ఒక గంటలోపు ముర్రుపాలను తప్పనిసరి ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పొట్ట నరసింహ, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, వార్డు సభ్యులు మహిళలు

## 15లోగా ఇకెవైసి చేయించుకోవాలి

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** ఇండియన్ గ్యాస్ వినియోగదారులు ఈనెల 15లోగా ఈకెవైసి చేయించుకోవాలని శ్రీయాదగిరి లక్ష్మి నరసింహ స్వామి ఇండియన్ గ్యాస్ డీలర్ గుండపునేని అనిత రాజశేఖర్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిర్ణీత సమయంలో ఈకెవైసి చేయించుకున్న వారికి ఒక గ్యాస్ సిలిండర్ ధర రూ.1,016లు ఉంటుందన్నారు. ఈకెవైసి చేయించుకోని వారికి ఒక గ్యాస్ సిలిండర్ ధర రూ.2,500లు ఉంటుందన్నారు. కావున వినియోగదారులు త్వరగా ఈకెవైసి చేయించుకోవాలని కోరారు.

## ఐక్యంగా ఉంటేనే సమస్యల పరిష్కారం



**ప్రజాపక్షం/కోదాడ:** మినిమోటార్ వాహనాల యాజమానులు ఐక్యంగా తమ సమస్యలను పరిష్కరించుకోవాలని మిని లారీ ట్రాన్స్‌పోర్టు అసోసియేషన్ అధ్యక్షులు ఎస్‌కె నయీం అన్నారు. ఆదివారం కోదాడలోని సంఘ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ డిజిల్ రేట్లు ఇన్సూరెన్స్ రవాణ పనులు పెరగడం వల్ల మోటార్ పరిశ్రమ నష్టాల్లో ఉందని ఈ పరిస్థితిలో పోటీ పడకుండా సీరియల్ విధానాన్ని పాటించి అసోసియేషన్‌ని బలోపేతం చేయాలన్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు సన్నద్ధంగా ఉండాలన్నారు. అసోసియేషన్ నాయకులు ఖాజా, శేను, వెంకటరత్నం, రఫీ, హన్ని, షరీఫ్, మాదర్‌సాబ్, సభ్యులు పాల్గొన్నారు.

## సూర్యాపేటకు రైల్వే సౌకర్యం కల్పించాలని నిరసన

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** జిల్లా కేంద్రంలోని వాకర్స్ క్లబ్ జమ్మిగడ్డ, శ్రీసాయి మల్టీ బ్రాంట్ కార్ సర్వీస్ సెంటర్ ఆధ్వర్యంలో సూర్యాపేటకు రైల్వే సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ సభ్యులు వినూత్న రీతిలో ఆదివారం నిరసన చేపట్టారు. చిక్ బుక్ రైలు అంటూ రైలు శబ్దాలను అనుకరిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించి అందరి దృష్టిని ఆకర్షించారు. సూర్యాపేట అభివృద్ధికి బుల్లెట్ రైల్ కీలకమని, రైల్వే కనెక్టివిటీతో జిల్లాకు పారిశ్రామిక, వ్యాపార రంగాల్లో మరింత పురోగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి బుల్లెట్ రైలు ప్రాజెక్టును అమలు చేయాలని వాకర్స్ క్లబ్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో మంకెన వీరారెడ్డి, ముదిరెడ్డి వెంకట్‌రెడ్డి, దారపునేని శ్రీనివాసరావు, నెమ్మాది వెంకటేశ్వర్లు, సలిగంటి నాగయ్య, అంకటి వెంకన్న పాల్గొన్నారు.



## చంద్రశేఖర్‌కు వ్యాపార సేవా ప్రవీణ అవార్డు

**ప్రజాపక్షం/చండూరు:** రుద్రాక్ష వైభవం పీఠం అనుబంధ సంస్థ లలిత కళా సమాఖ్య ఆధ్వర్యంలో ,స్వాతంత్ర దినోత్సవాల సందర్భంగా తొమ్మిది రాష్ట్ర లకు వివిధ విభాగాలలో ప్రముఖులకు అవార్డుల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త తేలుకుంట్ల చంద్రశేఖర్‌కు వ్యాపార సేవా ప్రవీణ అవార్డు ఇచ్చి స్వర్ణ ఘంటా కంకణం ప్రశంసాపత్రం అందుకొని ఘనంగా సన్మానం పొందారు. నల్లగొండ జిల్లా చండూరు మున్సిపాలిటీకి చెందిన తేలుకుంట్ల చంద్రశేఖర్ ప్రస్తుతం నల్గొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడుగా కొనసాగుతున్నారు. ఆయన సతీమణి తేలుకుంట్ల రాజకుమారి చండూరు మున్సిపాలిటీలో 1వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొంది వార్డు ప్రజలకు సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా తేలుకుంట్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ తనకు అవార్డు స్వర్ణ ఘంటా కంకణం ఇచ్చి సేవా కార్యక్రమాలకు మరింత ప్రోత్సాహం స్పూర్తి ఇచ్చిన లలిత కళా సమాఖ్య సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రస్థానంలో తనకు సహకరించిన వ్యాపార రంగం లోని వారికి రాజకీయ వర్గాల వారికి సేవా సంస్థలకు బంధు మిత్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## ఫ్లైఓవర్ నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడండి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణ సమీపంలో ఉన్న బైపాస్ రోడ్డు వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టకపోవడంతో నిత్యం అనేకమంది వాహనదారులు, ప్రయాణికులు రోడ్డు ప్రమాదాలకు గురై అమూల్యమైన ప్రాణాలను కోల్పోతున్నారని సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక చింతపల్లి బైపాస్ రోడ్డు వద్ద జరిగిన ప్రమాదంలో ఒకరు మరణించగా, పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటనను నిరసిస్తూ సమీప రామ తండా నివాసులు అడ్డంకి బైపాస్ రోడ్డుపై ఆదివారం రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైపాస్ రోడ్డు వద్ద వెంటనే ఫ్లైఓవర్ నిర్మించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని, ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పాలకులు, ప్రజాప్రతినిధులు స్పందించి బైపాస్ రోడ్డుపై ఫ్లైఓవర్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, రామ తండా వాసులు, సిపిఎం నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎర్రజెండా స్ఫూర్తితో పనిచేస్తా

**ప్రజాపక్షం/అర్వపల్లి :** ఎర్రజెండా స్ఫూర్తితో తన చివరి శ్వాస వరకు ప్రజల కోసం పనిచేస్తానని జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, ప్రతిక విలేకరి చొల్లేటి రమణ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి సమక్షంలో సిపిఎం పార్టీ కండువా కప్పి ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు, కార్మికులు, రైతులు, బడుగు బలహీన వర్గాల హక్కల కోసం నిరంతరం పోరాడే పార్టీ సిపిఎం అన్నారు. విద్యార్థి దశ నుంచి ప్రజా సమస్యలపై అవగాహన ఉందన్నారు. పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలిశెట్టి యాదగిరి రావు, నెమ్మాది వెంకటేశ్వర్లు, ములకలపల్లి రాములు, చెరుకు యాకలక్ష్మి, మట్టపెల్లి సైదులు, కోట గోపి పాల్గొన్నారు.



## చినపంగి లచ్చయ్య చిరస్మరణీయుడు

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** తన తుది శ్వాస వరకు క్రమశిక్షణ కలిగిన కమ్యూనిస్టుగా బ్రతికిన చిన్నపంగి లచ్చయ్య జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం చీదెళ్ల గ్రామంలో అనారోగ్యంతో మరణించిన లచ్చయ్య పార్థివ దేహం వద్ద నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొని అనంతరం మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో తనదైన పాత్ర పోషించిన తన తండ్రి చినపంగి గోపయ్య అడుగుజాడల్లో చివరి వరకు ఎర్రజెండాను భుజానికి ఎత్తుకొని లచ్చయ్య జీవించాడన్నారు. గ్రామ సమస్యలు పరిష్కారం చేయడంలో తనవంతు పాత్రను నిర్వహించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి రాములు, రణపంగ కృష్ణ, మడ్డి అంజిబాబు, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, గుర్రం గోపాల్‌రెడ్డి, స్వరాజ్యం, చిన్నపంగి తిరుపతయ్య పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరి ఓటు తుది జాబితాలో ఉండాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు తుది జాబితాలో ఉండేలా పార్టీ కార్యకర్తలు, శక్తి కేంద్రాల ఇంచార్జీలు ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఎన్యుమరేషన్ కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలను కలిసి సవరణ ప్రక్రియ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్యుమరేషన్ పత్రాలు సమర్పించేందుకు మరికొన్ని రోజుల సమయమే మిగిలి ఉన్న తరుణంలో పార్టీ కార్యకర్తలు చురుగ్గా పని చేయాలని కోరారు. వారి వారి పరిధిలోని ఓటర్లను కలిసి అవసరమైన సేవలు అందించాలని సూచించారు. కౌన్సిలర్ వెలుగు ఇందిర, ఇండస్ట్రియల్ సెల్ జిల్లా కన్వీనర్ తల్లం అశోక్, నాగుబండి జానాభాయి, గోనె కవితారెడ్డి, మంద శివ, మోదాల అశోక్, బంటు శివ, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.





## యాదన్నకు ఘన వీడ్కోలు

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** జిల్లా ప్రజా సంబంధాల అధికారి కార్యాలయంలో 31 సంవత్సరాల పాటు రికార్డు అసిస్టెంట్‌గా సేవలందించిన యాదన్న పదవీ విరమణ సందర్భంగా ఆదివారం అక్షర గార్డెన్ లో ఆత్మీయ వీడ్కోలు సభ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రజా సంబంధాల అధికారి వెంకటేశ్వర్లు హాజరై యాదన్నను సన్మానించి వారు అందించిన సేవలను కొనియాడారు. ఈసందర్భంగా డిపిఆర్ఓ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలో మూడు దశాబ్దాలకు పైగా నిబద్ధతతో పనిచేసి కార్యాలయానికి విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.అనంతరం పలువురు శాటిలైట్, ప్రింట్, ఎలక్ట్రానిక్, జర్నలిస్టు లు యాదన్నను శాలువాతో సత్కరించి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో డిపిఆర్ఓ కార్యాలయ సిబ్బంది,జర్నలిస్టులు,సన్నిహితులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** స్థానిక కె.ఎన్.ఎం డిగ్రీ కళాశాలకు చెందిన 1987 బీకామ్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పట్టణంలోని స్థానిక సాగర్ రోడ్‌లోని వైష్ణవి గ్రాండ్ రెస్టారెంట్‌లో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. మాశెట్టి సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి దశాబ్దాల విరామం తర్వాత సుమారు 35 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు కళాశాల నాటి మధుర స్మృతులను, గురువుల బోధనలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో 1987 బీకామ్ బ్యాచ్ సభ్యులు మాశెట్టి సుదర్శన్, రోజా రాణి, గుడిపాటి శ్రీను, ఎండి నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవ లేక అవస్థలు

**ప్రజాపక్షం/మోతె :** మండల కేంద్రంలో రెండవ మీ సేవ కేంద్రం లేకపోవడంతో రైతులు, విద్యార్థులు పలు రకాల పనుల నిమిత్తం ఆన్‌లైన్ సేవలు ఉపయోగించుకునే వారికి రోజువారి పనులు జరగక తీవ్ర అవస్థలు పడుతున్నారు. గడిచిన ఏడాది క్రితం ఒక మీ సేవా కేంద్రంలో లేని భూమికి పత్రాలు సృష్టించి అటు రైతులను ఇటు మండల రెవెన్యూ అధికారులను జైలుకు పంపడంతో నిలిచిపోయిన మీసేవా కేంద్రం. మండల కేంద్రంలో కేవలం ఒక్కే ఒక మీ సేవ కావడంతో కుల, ఆదాయ, నివాస, కుటుంబ వివరాలతో కూడిన ధృవీకరణ పత్రాల కోసం లబ్ధిదారులు వారాల తరబడి మీ సేవ చుట్టు తిరగవల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి రెండవ మీసేవా కేంద్రాన్ని మంజూరు చేసి పనులు వేగవంతం చేయడానికి కృషి చేయాలని కోరుతున్నారు.

## ప్రభుత్వ బడులను కాపాడుకుందాం



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** మన బడి మన పిల్లల భవిష్యత్తు, ఓ విద్యార్థులారా మన ప్రభుత్వ బడిని బతికించుకుందాం అనే నినాదంతో ఆదివారం పట్టణంలోని 3వ వార్డు ప్రాథమిక పాఠశాలలో పిపై ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో విద్యార్థులు ప్రతిభ గల పిడుగులు అవుతారన్నారు. మన పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పడిదల సైదులు, పీపుల్ ఫౌండేషన్ చైర్మన్ యాతాకుల సునీల్, కుంచం లింగస్వామి, పడిదల శ్రీను, గోల్కొండ మురళీ శేఖర్, కళ్యాణ్, మల్లయ్య, వెంకన్న పాల్గొన్నారు.




## పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** 40 సంవత్సరాల తరువాత 1985/86 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రీసరస్వతి విద్యా నిలయంలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని అలనాటి జ్ఞాపకాలను, మధురస్మృతులను పంచుకున్నారు. సుదీర్ఘ విరామం తరువాత తిరిగి కలుసుకోవడంతో ప్రతి ఒక్కరిలో ఉద్వేగ ఆనంద క్షణాలు వెల్లువిరిసాయి. అనంతరం తమ పూర్వ గురువులను వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పర్వతం శ్రీధర్ కుమార్, గుండా రమేష్, పి. నరేంద్రరావు, విద్యార్థులు డాక్టర్ డి. మురళీధర్ రెడ్డి, అనంతుల కృపాకర్, గాలి రమేష్, యామా నూతన్, గుడిపాటి శ్రీదేవి పాల్గొన్నారు.

## ఆగస్టు 10న జైల్‌భరో

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక,కర్షక,ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి కల్లూరి మల్లేష్ పిలుపునిచ్చారు.ఆగస్టు 10 దేశ వ్యాప్తంగా నిర్వహించే జైల్‌భరో కార్యక్రమంపై చౌటుప్పల్‌లో రౌండ్‌టెబుల్ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమా వేశంలో రైతుసంఘం రాష్ట్ర నాయకులు బూర్గు క్రిష్ణారెడ్డి,ప్రజాసంఘాల నాయకులు ఎండి. పాషా,గోశిక కర్ణాకర్,చీరిక సంజీవరెడ్డి, సైదులు, ఆకుల ధర్మయ్య,అంజిరెడ్డి,బత్తుల దాసు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** లయన్స్‌క్లబ్ అధ్యక్షులు లయన్ షేక్ యూసఫ్ ఆధ్వర్యంలో ఆదివారం స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతరామిరెడ్డి, డిస్ట్రిక్ చైర్‌పర్సన్ బట్టు మధు, చల్లా ప్రభాకర్‌రెడ్డి, ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి లు మాట్లాడుతూ స్నేహితుల దినోత్సవం స్నేహబంధాలను మరింత బలోపేతం చేసుకోవడం, పరస్పర ప్రేమాభిమానాలు, నమ్మకం, సహకారం, ఐక్యతను పెంపోందించుకోవలన్నారు. క్లబ్ అడ్వైజరీ జనరల్ చైర్‌పర్సన్‌గా రాచకొండ విజయలక్ష్మి ఎన్నికైన సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి సరికొప్పుల నాగేశ్వరరావు, కోశాధికారి సైదులునాయక్, గుండా సత్యనారాయణ, మూలగుండ్ల వెంకటరెడ్డి, నీలా శ్రీనివాస్, బాల వెంకటేశ్వర్లు, కీత కనకయ్య పాల్గొన్నారు.




## ఆర్ఎంపి, పిఎంపి పరిధికి మించి వైద్యం చేయరాదు

**ప్రజాపక్షం/చింతలపాలెం :** ఆర్ఎంపి, పిఎంపి గ్రామీణ వైద్యులు ఐకమత్యంతో ఉండాలని, పరిధికి మించి వైద్యం చేయరాదని సూర్యాపేట జిల్లా ఆర్ఎంపి సంఘం అధ్యక్షులు రవిబాబు, హుజూర్‌నగర్ డివిజన్ అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో శ్రీలక్ష్మి వెంకటేశ్వర కళ్యాణ మండపం నందు ఆర్ఎంపి సంఘ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సమస్యల కోసం నిరంతరం రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ పోరాటాలు చేస్తూనే ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం 2023 కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆర్ఎంపి, పిఎంపిలకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా చింతలపాలెం



మండల ఆర్ఎంపి సంఘం తరపునుంచి నూతనంగా ఎన్నికైన సూర్యాపేట జిల్లా అధ్యక్షులు దొంతగాని రవి బాబు, హుజూర్‌నగర్ డివిజన్ అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి సంఘం అధ్యక్షుడు మాధవరావు, ఏడుకొండలు, నాను నాయక్, షేక్ మున్నాన్, మునగ లింగరాజు, కె. రవి, షేక్ హుసేన్, నాగార్జునపు చారి పాల్గొన్నారు.

## అబాకస్‌తో విద్యార్థుల్లో వేగవంతమైన గణన నైపుణ్యాలు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** అబాకస్ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత,జ్ఞాపకశక్తి, ఆత్మవిశ్వాసం, వేగవంతమైన గణన నైపుణ్యాలు పెరుగుతాయని నల్లగొండ టూ టౌన్ సిఐ కె. ఆదిరెడ్డి అన్నారు.ఆదివారం నల్లగొండలోని ఎస్ఐపీ అబాకస్ ఆధ్వర్యంలో ఇటీవల రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ప్రాడిజీ పోటీల్లో ప్రతిభ కనబరిచిన నల్లగొండ విద్యార్థులకు ట్రోఫీలు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా సిఐ ఆదిరెడ్డి మాట్లాడుతూ, అబాకస్ శిక్షణ విద్యార్థుల్లో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. నల్లగొండ ఎస్ఐపీ అబాకస్ ఇన్‌చార్జి భవాని మాట్లాడుతూ, రాష్ట్రస్థాయి ప్రాడిజీ పోటీల్లో రిషిదర్, హరిణి, విరాట్, అజితేష్ రెడ్డి రన్నర్ ప్‌లుగా నిలవగా, మరో 35 మంది విద్యార్థులు రాష్ట్ర అవార్డులు సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లా దేవేందర్ రెడ్డి,యశ్వంత్,యువిన్ రెడ్డి,స్వాతి, కృష్ణ,గిరిబాబు,ఎల్లయ్యవెంకటరెడ్డి,పరమేశ్, కృష్ణ, సుధీర్ రెడ్డి,అబ్బాస్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఆందోళ్ మైసమ్మ బోనాలు

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ పరిధిలోని ఆందోళ్ మైసమ్మ 21వ బోనాల మహోత్సవంలో భాగంగా రెండవ రోజు చండీహోమం నిర్వహించిన అనంతరం మహిళలు,భక్తులు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు.సర్కార్ బోనాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్‌బాబు,చైర్మన్ కంచర్ల అశ్విన్‌రెడ్డిలు సమర్పించారు.హైద్రాబాద్‌తో పాటు తెలంగాణలోని కరీంనగర్,నిజామాబాద్ ప్రాంతాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన భక్తులు సైతం బోనాల మహోత్సవానికి తరలివచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. కొమిరిశెట్టి విజయ్‌కుమార్‌శిరిష దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో చౌటు



ప్పల్ వ్యవసాయ చైర్మన్ ఉబ్బు వెంటకయ్య,గ్రామ సర్పంచ్ గిర్కంటి నిరంజన్‌గౌడ్,మాజీ సర్పంచ్ పబ్బు రాజుగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మునిసిపాలిటీ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, ధర్మకర్తలు మహేందర్‌రెడ్డి పాల్గోన్నారు.

## వర్షాలు కురవాలని వరుణ దేవునికి పూజలు

**బండలపై పాశం తిన్న వడ్డేపల్లి గ్రామస్తులు**

ప్రజాపక్షం/నాంపల్లి : వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ ఆశించిన స్థాయిలో వానలు కురవకపోవడంతో సకాలంలో పంటలు పండక రైతులు,ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ క్రమంలో వర్షాలు కురిసి, ఊరు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ గ్రామస్తులు పాత పద్ధతుల్లో వరుణ దేవుడిని ప్రసన్నం చేసుకునేందుకు వినూత్న పూజలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జంపల లక్ష్మీ సైదులు,బుషిపాక యాదయ్య (ఉప సర్పంచ్) సిపిఐ సీనియర్ నాయకులు బుసిపాక గోపాల్,చాపల యాదయ్య, ఊరిపాక మారయ్య, కొండపల్లి రమేష్, వట్టి కోటి యాదయ్య, పోలగోని ముత్తయ్య, లక్ష్మీనారాయణ గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.



## స్నేహితుడికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** స్నేహితుల దినోత్సవం నాడు తమ స్నేహన్ని చాటుకున్నారు.తన మిత్రుడు అనారోగ్యంతో కాలు పోగోట్టుకున్నాడు.ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న స్నేహితుడికి అండగా నిలవాలనే ఆలోచనతో పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు రూ.50వేలు నగదు ఇచ్చి తమ స్నేహన్ని చాటుకున్న ఘటన చౌటుప్పల్ మునిసిపల్ కేంద్రంలో ఆదివారం జరిగింది.చిందం రవి మల్లికార్జున హైస్కూల్‌లో పదవ తరగతి చదువుకున్నాడు.ఇటివల అనారోగ్యంతో కాలు తోలగించాల్సి వచ్చింది.దీంతో అతను ఏ పని చేయలేక ఇంటి వద్దే ఉంటున్నాడు. విషయం తెలుసుకున్న స్నేహితులు కలిసి రూ.50వేలు పోగుచేసి రవి కి ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుర్కంటి శ్రీధర్‌రెడ్డి,అన్నమోని రాజేష్, సుర్కంటి సురేష్‌రెడ్డి,ఉష్కాగుల మురళి,వినోద్‌కుమార్, సయ్యద్ ఇర్ఫాన్,జోగ్రిగల ఆంజనేయులు,నరేష్,స్వామినాధన్,శ్రీను తదితరులు పాల్గోన్నారు.





## గ్రామదేవతలకు జలాభిషేకం

**ప్రజాపక్షం/కోదాడ:** వరుణ దేవుని కరుణా, కటాక్షంతో వర్షాలు సమృద్ధిగా కురవాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరుతూ ఆదివారం కోదాడలోని శ్రీరంగాపురం గ్రామంలోని 5, 6 వార్డుల మహిళలు భక్తిశ్రద్ధలతో సంప్రదాయపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం జలబిందెలతో ఊరేగింపుగా వెళ్లిన మహిళలు నభిశీల (బొడ్రాయి)తో పాటు గ్రామదేవతలైన ముత్యాలమ్మ, అంకమ్మ, కట్టమైసమ్మ తల్లులకు బిందెలతో పవిత్ర జలాలను తెచ్చి జలాభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, కందుల చంద్రశేఖర్, నాగేంద్రమ్మ, చిత్తలూరు శివయ్య, బెక్కం వెంకటేశ్వర్లు, వనపర్తి రామయ్య, వంక నాగేశ్వరరావు, చిత్తలూరి రజిని, అగ్గిడి హరిబాబు, పల్లా లక్ష్మయ్య పాల్గొన్నారు.

## అధికార పార్టీ ఎజెంట్‌గా ఆలయ కార్యనిర్వహణాధికారి

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** ఆందోళ్ మైసమ్మ బోనాల మహోత్సవంలో అధికార పార్టీ ఎజెంట్‌గా ఆలయ కార్యనిర్వహణాధికారి మోహన్‌బాబు వ్యవహరించడం విచారకరమని దండుమల్కాపురం గ్రామ సర్పంచ్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కంటి నిరంజన్ గౌడ్ పత్రిక ప్రకటనలో పేర్కోన్నారు.ప్రభుత్వ పదవిలో ఉన్న అధికారి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధిని అవమానపరిచేలా వ్యవహరించారని తెలిపారు.అధికార పార్టీ నేతలకు తలోగ్గి ఇష్టానుసారంగా పని చేయడం తగదని అన్నారు.ఆలయంలో జరుగుతున్న కార్యక్రమాలకు చెప్పకుండా అవమానపరిచే విధంగా ఈఓ తీరు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రోటోకాల్ పాటించకుండా నిర్లక్ష్యం చేసిన ఈఓ పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదిలా ఉండగా ఆలయ ఈఓ మోహన్‌బాబు ను వివరణ కోరగా ఎక్కడ ప్రోటోకాల్ ను విస్మరించలేదని చెప్పారు.ఆలయంలో మూడు రోజుల పాటు జరిగే అన్ని కార్యక్రమాల వివరాలను సర్పంచ్‌కి తెలియజేయడం జరిగిందన్నారు.

## 6న నకిరేకల్‌కు గీతన్నల బస్సుయాత్ర

**ప్రజాపక్షం/నకిరేకల్ :** ఈనెల 6న నకిరేకల్‌లో అమరవీరుల యాదిలో జరిగే గీతన్నల చైతన్య బస్సు యాత్ర రోడ్‌షోకు కేతేపల్లి, నకిరేకల్, శాలిగౌరారం మండలాల గీత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కేజీకేఎస్ మండల అధ్యక్షుడు పొడిచేటి వీరయ్య, కార్యదర్శి గుడుగుంట్ల బుచ్చిరాములుకోరారు. ఆదివారం మండలంలోని పాలెం, నోముల గ్రామాల్లో కల్లుగీత సహకార సంఘాల ఆధ్వర్యంలో చైతన్య బస్సు యాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో నర్సింగు సైదులు, చౌగోని ప్రభాకర్, కేజీకేఎస్ మండల గౌరవాధ్యక్షుడు ఎరుకలి అంజయ్య, కొప్పు ఎంకన్న, గుండె గోన జంగయ్య, ఎరుకలి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## జైల్‌భరోను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** క్విట్ ఇండియా స్ఫూర్తితో మోడీ కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా ఆగష్టు 10న నిర్వహించే జైల్‌భరోను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన సిఐటియు జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. నాడు బ్రిటిష్ వాడికి వ్యతిరేకంగా ఆగష్టులో క్విట్ ఇండియా ఉద్యమం పిలుపుతో బ్రిటిష్ వారి నుండి భారత్ స్వతంత్ర భారత దేశం సిద్ధించిందని గుర్తు చేశారు. కోటగిరి వెంకట నారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, వట్టెపు సైదులు, ముత్యాలు, శివ కృష్ణకుమార్, స్వరాజ్యం, అనంతుల మల్లయ్య, సాయికుమార్, మామిడి సుందరయ్య, చాగంటి రమణ పాల్గొన్నారు.



# స్కూటీని ఢీకొట్టిన కంటైనర్...

## భార్య మృతి, భర్తకు తీవ్ర గాయాలు

## బంధువులు, గ్రామస్తుల ఆందోళన

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని రవీంద్రనగర్ బైపాస్ రోడ్డు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్కూటీపై వెళ్తున్న భార్యాభర్తలను కంటైనర్ వాహనం బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో భార్య అక్కడికక్కడే మృతిచెందగా భర్త ఆసుపత్రిపాలైన సంఘటన జరిగింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు వాటర్ ట్యాంక్ తండాకు చెందిన ధనావత్ సేవ్యా భార్య ధనావత్ కమల (40)తో కలిసి స్కూటీపై మిర్యాలగూడ వైపు వచ్చే క్రమంలో రవీంద్రనగర్ బైపాస్ వద్ద అద్దంకి నార్కట్పల్లి రహదారి దాటుతుండగా నల్గొండ నుండి వాడపల్లి వైపు వెళ్తున్న కంటైనర్ వాహనం అతి వేగంగా స్కూటీ వెనక నుండి బలంగా ఢీకొట్టడంతో స్కూటీ వెనకవైపు కూర్చున్న కమల మృతదేహం తీవ్ర గాయాలతో శరీరం ఛిద్రమై అక్కడికక్కడే మృతిచెందగా, సేవ్యా తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదం జరిగినప్పటికీ కంటైనర్ వాహనం డ్రైవర్ ఆపకుండా పరారయ్యాడు. గమనించిన స్థానికులు సేవ్యా ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతురాలి బంధువుల



ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టూ టౌన్ ఇన్స్పెక్టర్లు నాగభూషణరావు, సోమనర్సయ్య తెలిపారు. రోడ్డు ప్రమాదం పై సమాచారం అందుకున్న మృతురాలి బంధువులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల జంక్షన్ల వద్ద తరచుగా ప్రమాదాలు జరుగుతూ అనేకమంది మృత్యువాత పడుతున్నారని, ఫ్లైఓవర్లు నిర్మిస్తామంటున్న ప్రజాప్రతినిధులు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని దీంతో ప్రమాదాలు రోజు రోజుకి ఎక్కువవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఫ్లైఓవర్ల నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలని, మృతురాలి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రమాదం సమాచారం అందుకున్న స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వపరంగా కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.

# కొత్త పింఛన్లు అందేనా...

## యాదాద్రిభువనగిరి జిల్లాలో 28వేలు పైగా దరఖాస్తులు

**ప్రజాపక్షం/చౌటుప్పల్** : ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులను స్వీకరించినా,పింఛన్ల మంజూరిపై రాష్ట్ర ప్రభుత్వం పలు మార్లు ప్రకటనలు చేసింది.రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున జూన్ 2న కొత్త పింఛన్ల మంజూరు ప్రకటిస్తారని దరఖాస్తుదారులు ఆశలు పెట్టుకున్నారు.కానీ ప్రకటించలేదు.గత నాలుగు సంవత్సరాలుగా పింఛన్లు మంజూరి కోసం అర్హత కలిగినవారు ఎదురు చూస్తున్నారు.గత ప్రభుత్వం 65 ఏండ్ల నుండి 57 ఏండ్లకు తగ్గించారు.అయిన ఒక్క కొత్త పింఛన్ మంజూరు కాలేదు.దీంతో దరఖాస్తు దారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలో భాగంగా పించన్లు కూడా ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చారు.చేయూత పథకం కింద వికలాంగులకు రూ.4,016 ను రూ.6016కు ,ఇతర పించన్లను రూ.2016 ను రూ.4016కు పెంచి ఇస్తామని చెప్పారు.పాత పెన్షన్లు పెంచకపోగ కొత్త పింఛన్లను ఇప్పటి వరకు మంజూరు చేయలేదు.

**–జిల్లాలో 28,660 కొత్త పింఛన్ల దరఖాస్తులు పెండింగ్..**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని గ్రామాల్లో,పట్టణాల్లో ప్రభుత్వం చెపట్టిన ప్రజాపాలన సభల్లో కొత్త పింఛన్ కోసం సుమారు 28,660 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు చెప్తున్నారు.వీటిని గతంలోనే ఆన్లైన్ చేసిన కూడా ఇప్పటివరకు ప్రభుత్వం ఒక్కరికి కూడ పింఛన్ అందించలేదు.తాజాగా సిఎం రెవంత్రెడ్డి ఆగస్టు 15 నుండి కొత్త పింఛన్లు మంజూరు చెస్తామని ప్రకటించారు.దీంతో పింఛన్ కోసం దరఖాస్తు చెసుకున్న వారు కళ్ళల్లో ఓత్తులు వేసుకుని ఎదురు చూస్తున్నారు.అయితే కొత్త పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునే ఫారంలో వయస్సును 57 నుండి 65సంవత్సరాలు మార్పు చేయడంతో ప్రజలు అయోమయంలో ఉన్నారు.గత ప్రభుత్వం ఇచ్చిన వయస్సు ఆధారంగానే కొత్త పింఛన్లు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.



# మంత్రి కోమటిరెడ్డికి ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/నకిరేకల్:** స్నేహితుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని టిపిసిసి ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, నాగులవంచ లింగారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్నేహితుల దినోత్సవం






**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** యోగా క్లబ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో ఆదివారం స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ లోకంలో స్నేహాన్ని మించినది ఏమీ లేదని, మానవ సంబంధాల్లో స్నేహమే అన్నింటి కంటే గొప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగా క్లబ్ సభ్యులు పైడిమర్రి సురేష్, కోలా సైదులు, కంచర్ల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి, నాగభూషణం, గుడిపాటి కోటయ్య, కంచరకుంట్ల దయాకర్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో కళాకారుడు నకిరేకంటి కిరణ్ కుమార్, బీసీ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు, జంగా లక్ష్మణ్ యాదవ్, బీసీ జేఏసీ కోకన్వీనర్ జయరాజు, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి దుర్గయ్య, మైనార్టీ నాయకులు మహిమూద్, దేవదానం, బీసీ విద్యార్థి సంఘం నాయకుడు నక్క నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం నందు ఆదివారం జాతీయ, అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా అధ్యక్షుడు ఎన్‌విటి, పంతులాల్ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి స్నేహితుల బ్యాండ్లను కట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌గౌడ్, కోశాధికారి కృష్ణకిషోర్, భాస్కర్ రెడ్డి, వెంకన్న, జగదీశ్వర్, శ్రీను, గోపి, సైదులు, హనుమంతు, నారాయణ, బాలాజీ, సురేష్, శాంసన్, మధుసూధన్‌రెడ్డి, శేఖర్, రాజు, రమేష్, రఘు క్రీడాకారులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసేందుకే కమిటీలు

**ప్రజాపక్షం/నాంపల్లి :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాంపల్లి మండల నూతన కమిటీలను అతిత్వరలోనే ఏర్పాటు చేయనున్నట్లు ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు బుషిపాక ఏడుకొండలు మాదిగ నాయకులు తెలిపారు.మండల పరిధిలోని గ్రామ కమిటీలతో పాటు మండల స్థాయి కార్యవర్గాన్ని త్వరలోనే పూర్తిస్థాయిలో పునర్వ్యవస్థీకరిస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాదిగల హక్కుల సాధన, ఎస్సీ వర్గీకరణ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసేందుకే ఈ నూతన కమిటీలను వేస్తున్నట్లు తెలిపారు.త్వరలోనే సమావేశం మండలంలోని గ్రామాలు,అనుబంధ సంఘాల బాధ్యులతో త్వరలోనే ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మండల పరిధిలోని బోడంగిపర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామశాఖ ఉపాధ్యక్షుడు ,గ్రామ 7వ వార్డు మెంబర్ రెవల్లి నరేష్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పిటల్‌లో చికిత్స పొదుతున్నాడు. ఇట్టి విషయం తెలుసుకున్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదివారం నిమ్స్ ఆస్పిటల్‌కు వెళ్లి కిడ్నీ బాధితుడు రెవెల్లి నరేష్‌ను పరామర్శించారు. తక్షణ సాయంగా కుటుంబ సభ్యులకు 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కట్కూరి సత్తయ్య , వర్కాల శ్రవణ్ , అంబేద్కర్ , వట్టికోటి శ్రీను, ఎండి సత్తార్ , రెవెల్లి శ్రీను ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా కాళికామాత ఆషాఢ బోనాలు

**ప్రజాపక్షం/నకిరేకల్** : పట్టణంలోని సంతోష్‌నగర్‌లో శ్రీ స్వయంభు కాళికామాత ఆషాఢ బోనాల వేడుకలు ఆదివారం భక్తిశ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు ఎత్తుకొని అమ్మవారికి సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు.డప్పుల మోతలు,శివశక్తుల విన్యాసాలు, ముత్యాల నృత్యాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.ఈ సందర్భంగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య , శాసనమండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లగాటి ప్రసన్న రాజ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమాల్లో నాలుగో వార్డు మాజీ కౌన్సిలర్ గాజుల సుకశ్రీనివాస్,ఆలయ కమిటీ చైర్మన్ గర్రె మురళీమోహన్, బ్రహ్మదేవుర రవిశంకర్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు లింగాల వెంకన్న,యానాల శ్రీనివాస్ రెడ్డి,లక్ష్మినారాయణరెడ్డి, ఎల్లపురెడ్డియాదగిరి రెడ్డి, గార్లపాటి రవీందర్ రెడ్డి, చెరుకు వెంకటాద్రి వెంకటేశ్వర్లు, రాచకొండ వెంకన్న,గుర్రొపం గణేష్ ,పల్లె విజయ్, సామ శ్రీనివాస్ రెడ్డి పట్టణ ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# వార్డు సభ్యుల ఫోరం నూతన ఇంచార్జిగా సురేందర్ కుమార్

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల ఫోరం సూర్యాపేట నియోజక వర్గ నూతన ఇంచార్జిగా చిత్రం సురేందర్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలో జిల్లా ఫోరం ఇంచార్జి షేక్ నజీర్ ఆధ్వర్యంలో జరిగిన మండల స్థాయి వార్డు సభ్యుల సమావేశంలో ఈ నియామకాన్ని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా సురేందర్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి, జిల్లా ఇంచార్జి నజీర్ పాషా, సూర్యాపేట నియోజక వర్గ వార్డు సభ్యులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయనను వార్డు సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఫోరం ముఖ్య నాయకులు, వార్డు సభ్యులు రాచూరి సీతారాములు, సూరపల్లి సైదులు, కొండేటి ఉపేందర్, జక్కి వెంకన్న, ధరావత్ నగేష్, గంగరపు నాగరాజు, ఆరూరి యలమంచి, నగేష్, నాగు పాల్గొన్నారు.

